


స్వాధీనం చేసుకున్న సామగ్రి, వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుధీర్‌బాబు

సులభంగా డబ్బు సంపాదించాలని..

నకిలీ యూఎస్ డాలర్లు, నోట్ల ప్రింటింగ్

- నిందితుడి అరెస్ట్
- రూ. 5 లక్షల విలువగల 500 ఫేక్ నోట్లు, ప్రింటింగ్ సామగ్రి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు నకిలీ నోట్లు తయారు చేసి సరఫరా చేస్తున్న నిందితుడిని ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా, ఆత్మకూర్ మండలం, అమరచింత గ్రామానికి చెందిన కర్లి నవీన్‌కుమార్ డిప్లొమా ఇన్ మల్టీమీడియా పూర్తి చేశాడు. ఆర్థిక ఇబ్బందులు రావడంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ నోట్లు తయారు చేయాలని పథకం వేశాడు. నోట్ల తయారీకి పనికి వచ్చే 45 జీఎస్‌ఎం పేపర్ కోసం ఇండియా మార్ట్‌లో వెతుకుతుండగా కోల్‌కతాకు చెందిన వ్యాపారి పరిచయం అయ్యాడు. నకిలీ నోట్ల తయారీకి సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చాడు. నోట్ల తయారీ కోసం ప్రింటర్, కలర్స్ కొనుగోలు కోసం కర్నూల్‌లో ఉన్న స్నేహితుడిని నవీన్ సంప్రదించగా అతడు డబ్బు ఇవ్వడంతో ఎపిసన్ ప్రింటర్, కలర్స్ కొన్నాడు. ఈ ప్రింటర్ సాయంతో తీసిన రూ. 500నోట్లు సరిగా రాకపోవడంతో కోల్‌కతా వ్యాపారి నోట్లలో ఉండే కరెన్సీ త్రెడ్‌ను పోలిన పేపర్‌ను నవీన్‌కు పంపాడు. ఆ పేపర్‌తో సెక్యూరిటీ త్రెడ్ తయారు చేశాడు. త్రెడ్‌ను పేపర్లలో పెట్టి కొరియర్ ద్వారా కోల్‌కతా, విజయవాడ, గుజరాత్ పంపించాడు. యూఎస్ డాలర్ వాటర్‌మార్క్ షీట్లను కూడా తయారు చేసి వేర్వేరు ప్రాంతాలకు కొరియర్ చేశాడు.

నోట్‌లకు సంబంధించిన త్రెడ్‌లు సరఫరా చేస్తున్న తరుణంలో కోల్‌కతా వ్యాపారి గుజరాత్‌కు చెందిన వ్యక్తిని పరిచయం చేశాడు. గుజరాత్ వ్యక్తి నవీన్‌ను కలిసేందుకు హైదరాబాద్ వచ్చాడు. నవీన్‌కు కరెన్సీ ప్రింట్ చేసేందుకు ఖరీదైన ప్రింటర్‌ను ఇప్పించాడు. నవీన్‌కు పేపర్ షీట్‌కు రూ.50 చొప్పున 25 లక్షల షీట్ ప్రింట్ చేసి ఇచ్చే ఆర్డర్ కూడా వచ్చింది. గుజరాత్‌కు చెందిన వ్యక్తి ఆర్డర్ మేరకు రూ.500 నకిలీ నోట్లు రూ.5 లక్షల విలువగలవి ప్రింట్ చేశాడు. ఈ నోట్లను డెలివరీ ఇచ్చేందుకు తుక్కుగూడ జంక్షన్‌లో వేచి చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ, పహాడిషరీఫ్ పోలీసులు అతడిని పట్టుకున్నారు. నిందితుడు నవీన్ నుంచి నకిలీ రూ.500 నోట్లు, రంగులు, ప్రింటర్, 45 జీఎస్‌ఎం పేపర్, కలర్స్ గాంధీ బొమ్మ వేసిన స్క్రీన్ ప్రింటింగ్ ఫ్రేములు, సెక్యూరిటీ దారం ఉన్న పేపర్లు స్వాధీనం చేసుకున్నారు.



ఫుట్ ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

మధుమేహంతో పాదం సమస్యలు

- నరాలు బలహీనపడితే ఆకారంలో మార్పు
- అందుబాటులోకి ఆధునిక చికిత్స
- అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ ఆంకిల్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పాదం, మడమ సమస్యలు ఎక్కువశాతం మధుమేహం కారణంగా వస్తున్నాయని అపోలో ఆస్పత్రి పిల్లల శస్త్రనిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ శేషభట్టారు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ అండ్ ఆంకిల్ కేర్ కేంద్రం' ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నరాలు బలహీనపడినప్పుడు పాదం ఆకారంలో మార్పు వస్తుందన్నారు. దీనికి ఆక్యూట్ చార్కాట్ డిసీజ్ అనే అధునాతన న్యూరోపతి చికిత్స అందిస్తున్నామన్నారు. కింగ్స్ కాలేజ్ ఆస్పత్రి(లండన్) ఫుట్ ఆంకిల్ సర్జన్, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డయాబెటిక్ ఫుట్ సర్జన్స్ అధ్యక్షుడు డాక్టర్ వేణు కవర్తపు మాట్లాడుతూ.. మధుమేహ రోగుల్లో చలనం లోపిస్తే గుండె, మూత్రపిండాల వైఫల్యం, స్ట్రోక్ వంటి సమస్యలకు దారితీస్తుందన్నారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో మినహా భారతదేశంలో మరెక్కడా పాదం, చీలమండ సేవలు అందుబాటులో లేవన్నారు. మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ.. మధుమేహంతో బాధపడే రోగుల్లో చాలామందికి పాదం చీలమండ సమస్యలు ఉంటాయన్నారు. ఫుట్ ఆంకిల్ సర్జన్ వరుణ్ కొమ్మలపాటి, సీఈఓ తేజస్వీరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోండి

- వైద్యాధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ క్లినిక్‌లు, ఆస్పత్రులను నడిపించే వ్యక్తులు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ కదిరివన్, అడిషనల్ డీసీపీ మనోహర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకట్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీరంగ్ అబ్కారీ తదితరులు పాల్గొన్నారు.

కేసు నుంచి తప్పించేందుకు లంచం.. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ/అఫ్జల్‌గంజ్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కేసు నుంచి పేరును తొలగించేందుకు లంచం తీసుకున్న ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎల్. బాలు చౌహాన్ గతంలో ఓ మిస్సింగ్ కేసులో పేరును తప్పించేందుకు బాధితుడి నుంచి రూ. 1.50 లక్షలు డిమాండ్ చేసి రూ. 50 వేలు తీసుకున్నాడు. బాలు చౌహాన్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇతడి అవినీతిపై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు, బాధితుడి నుంచి లంచం తీసుకున్న విషయాన్ని ధ్రువీకరించుకున్నారు. బాలును శుక్రవారం అరెస్ట్ చేసి, నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

సినీ ప్రముఖుల నుంచి ఏం స్వాధీనం చేసుకున్నారో చెప్పాలి

- హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి

పంజాగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సినీరంగ ప్రముఖులపై జరుగుతున్న ఐటీ దాడుల్లో ఏం స్వాధీనం చేసుకున్నారో అధికారులు బయటపెట్టాలని హైకోర్టు న్యాయవాది పి.శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన సినిమాలకు సంబంధించిన వారిపై గడిచిన నాలుగు రోజులుగా ఆదాయ పన్ను శాఖ అధికారులు దాడులు చేస్తున్నారని, దాడులు పూర్తయిన తర్వాత అధికారులు ఎవరి వద్ద నుంచి ఏం స్వాధీనం చేసుకున్నారో వివరాలను బహిర్గతం చేయాలన్నారు. బెనిఫిట్ షో, ప్రీమియర్ షో, అదనపు షోలు, సినిమా టికెట్ల రేట్ల పెంపు తదితర వాటిపై తాము ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు. పుష్ప-2 సినిమా షో సందర్భంగా చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో ఇకనుంచి టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు అనుమతులు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించారని, అయితే గేమ్‌ఛేంజర్ సినిమాకు మినహాయింపు ఇవ్వడంతో ఈ నెల 9న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా 10న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు గుర్తు చేశారు. ఐటీ శాఖకు, సీఎంకు, పీఎంకు, సీబీఐ, ఈడీకి లేఖలు కూడా రాశామని, వాటి ఫలితంగానే ఐటీ రైడ్స్ జరుగుతున్నాయని భావిస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

రేపు భారత మాతకు మహాహారతి

- పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ఏర్పాట్ల గురించి చర్చిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ నాయకులు

ఖైరతాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా కిషన్‌రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి శుక్రవారం పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం పీవీ నర్సింహారావు మార్గ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భారత మాత ఫౌండేషన్ చైర్మన్ శ్యాంసుందర్‌గౌడ్, ప్రతినిధులు గౌతంరావు, శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

- ప్రభుత్వాన్ని కోరిన ప్రొ.హరగోపాల్

పంజాగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ఉద్యమ సమయంలో హామీలు ఇచ్చిన నాయకులు గత ప్రభుత్వంలో 6.6 శాతం నిధులు మాత్రమే విద్యకు కేటాయించారని పలువురు వక్తలు ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు ప్రస్తుతం ప్రభుత్వంలో కేవలం 7.6 శాతం నిధులు కేటాయించించారన్నారు. సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ, సోషల్ డెమొక్రటిక్ ఫోరం, ఎంవీ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి, రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు, అందరికీ నాణ్యమైన విద్య అనే అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, ఆచార్యులు పాల్గొని మాట్లాడారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. విద్యా రంగంలోకి ఒక మాఫియా వచ్చిందని ఆరోపించారు. ఎంపీలు, ప్రజాప్రతినిధులు వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, విద్యా సంస్థలు నెలకొల్పారన్నారు. విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 రోజుల పాటు పర్యటించి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు, 14న రాష్ట్ర స్థాయిలో ధర్నా కార్యక్రమంతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు 20 నుంచి గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ చక్రధర్ రావు, ప్రొఫెసర్లు నర్సింహారెడ్డి, పద్మజా షా తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ పేరుతో కాంగ్రెస్ రాజకీయం

- బీజేపీ నాయకుల ఆరోపణ

బంజారాహిల్స్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): డా బీఆర్ అంబేడ్కర్ పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 46, అంబేడ్కర్ నగర్ బస్తీలో 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకులు స్థానికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్" కాడిగారి భోజిరెడ్డి, ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడానికి రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకొని దిగజారుడు రాజకీయాలు చేస్తుందన్నారు. దేశాన్ని అత్యధిక సార్లు పాలించిన కాంగ్రెస్ ఎప్పుడూ అంబేడ్కర్‌ను గౌరవించలేద విమర్శించారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ బలహీన వర్గాల సంక్షేమం కోసం శ్రమిస్తున్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మద్దంగుల శ్రీనివాస్, సెంట్రల్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నీరజ, లీగల్ సెల్ కో కన్వీనర్ కస్తూరి పాల్గొన్నారు.

దొంగిలించిన కారులో వెళ్తూ చైన్ స్నాచింగ్

బంజారాహిల్స్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): దొంగిలించిన కారులో వెళ్లి ఒంటరిగా వెళుతున్న మహిళ మెడలో చైన్ అపహరించిన అనంతరం కొద్ది దూరం వెళ్లి కారు వదిలేసి పారిపోయాడో నిందితుడు. ఇలా మూడు గంటల వ్యవధిలో రెండు చోరీలు చేశాడు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12లో నివసించే ఆఫ్రోజ్ ఓమ్నీ కారు ఈ నెల 23న రిపేర్‌కు రావడంతో ఎస్‌బీటీనగర్ కమాన్‌లో మెకానిక్‌కు ఇచ్చాడు. రిపేర్ పూర్తయ్యాక మెకానిక్ విషయాన్ని ఆఫ్రోజ్‌కు తెలియజేశాడు. శుక్రవారం ఉదయం ఆఫ్రోజ్ వెళ్లి చూడగా వ్యాన్ కనిపించలేదు. దీంతో బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించగా కారు తాజ్ కృష్ణ నుంచి వెళుతుండటం గుర్తించారు. కొద్ది సేపటికే ఆనంద్‌నగర్‌కాలనీలో హౌస్ కీపింగ్‌లో పని చేసే నర్సమ్మ ఒంటరిగా వెళుతుండగా ఓమ్నీ కారులో వెళ్లిన అగంతకుడు ఆమె మెడలో ఉన్న 2.5 తులాల బంగారు గొలుసు స్నాచింగ్ చేసి పారిపోయాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న విజయారెడ్డి

ఖైరతాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలువురు అర్థిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కార్పొరేటర్ విజయారెడ్డి పంపిణీ చేశారు. బంజారాహిల్స్‌కు చెందిన మస్రత్ మినాజ్‌తో పాటు మరి కొందరికి ఆమె చెక్కులు అందజేశారు.

ఐదో రోజుకు చేరిన ఆర్టిజన్ల రిలే దీక్షలు

ఖైరతాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థల్లోని ఆర్టిజన్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కన్వర్షన్‌కు అనుమతించాలని టీవీఎస్సీ జేఏసీ హైదరాబాద్ సెంట్రల్, సౌత్ సర్కిళ్ల నాయకులు డిమాండ్ చేశారు. మింట్ కాంపౌండ్‌లో ఆర్టిజన్ల రిలే దీక్షలు ఐదవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా సెంట్రల్ సర్కిల్ చైర్మన్ ధన్‌రాజ్, కన్వీనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆర్టిజన్లకు తప్పకుండా న్యాయం చేస్తారనే నమ్మకంతో ఉన్నామన్నారు.

'మా ప్లాట్లు కబ్జా చేస్తున్నారు'

పంజాగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): తమ ప్లాట్లు కబ్జాకు గురయ్యాయని, సంగారెడ్డి జిల్లా సర్వే అధికారులు కబ్జాదారుడికి అనుకూలంగా సర్వే చేశారని పలువురు ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక స్థానిక నాయకులతో పాటు నల్గొండ జిల్లాకు చెందిన ఓ ఎంపీ హస్తం ఉందని ప్లాట్ల యజమానులు చెబుతున్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ గ్రామానికి చెందిన నేతాజీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, పలువురు బాధితులు మాట్లాడారు. తమ స్థలాల పక్కనే కృష్ణంరాజు స్థలం కొనుగోలు చేశారని, అప్పటి నుంచి తమ ప్లాట్లపై అతని కన్నుపడిందన్నారు. సీఎం రేవంత్ స్పందించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

నుమాయిష్‌లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): నుమాయిష్‌లో సందర్శకులకు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ అంశాలపై అవగాహన కల్పించేందుకని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ప్లాస్టిక్, బయోమెడికల్, మున్సిపల్ ఘన వ్యర్థాలు, బయోమాస్ బర్నింగ్ పొల్యూషన్, వాయు కాలుష్యం, పారిశ్రామిక కాలుష్యం, నీటి సంరక్షణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ అంశాలపై పీసీబీ అధికారులు సందర్శకులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి టీజీపీసీబీ చేపట్టిన కార్యక్రమాల గురించి తెలుసుకోవడానికి సందర్శకులు ఆసక్తి కనబరిచారు.

సబ్సిడీ రుణాల పేరుతో రూ.4.9 లక్షలు కాజేశారు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పీఎం కిసాన్ యోజన స్కీం ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామని బురిడీ కొట్టించిన సైబర్ క్రిమినల్స్ నగరానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి నుంచి రూ.4.9 లక్షలు కొల్లగొట్టారు. మోసపోయినట్లు ఆలస్యంగా గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన 36 ఏళ్ల ప్రైవేట్ ఉద్యోగికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అందులో పీఎం కిసాన్ యోజన స్కీం ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామని ఉండటంతో నిమజమని నమ్మిన బాధితుడు లింకు ఓపెన్ చేసి వివరాలు నమోదు చేశాడు. వివరాలు నమోదు చేయగానే ఓటీపీలు రావడంతో, రుణాలకు సంబంధించినవే అనుకుని బాధితుడు క్రిమినల్స్ చెప్పినట్లు చేశాడు. దీంతో అతడి రెండు క్రెడిట్ కార్డుల నుంచి రూ.4.9 లక్షలు కాజేశారు. ఆ తర్వాత వారు స్పందించకపోవడంతో బాధితుడు మెసేజ్‌లను చెక్ చేసుకుని డబ్బులు మాయమైనట్లు గుర్తించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ తెలిపారు.



దావోస్ పర్యటన ముగించుకుని నగరానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ ఎంపీ కె.కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు.

- బంజారాహిల్స్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి)

ప్రజావాణికి 8,603 దరఖాస్తులు

బంజారాహిల్స్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 8,603 దరఖాస్తులు అందాయి. ఇందిరమ్మ ఇండ్ల కోసం 8,100 దరఖాస్తులు రాగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 252, విద్యుత్ శాఖకు 110, రెవెన్యూకు 51, ప్రవాసి ప్రజావాణికి 5, ఇతర శాఖలకు సంబంధించి 85 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి, 'స్టేట్ నోడల్ అధికారి అధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు.

సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

- కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ



నీలిమను సన్మానిస్తున్న డీసీసీ మహిళా అధ్యక్షురాలు కవిత

అమీర్‌పేట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహిళల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట నీలిమ తెలిపారు. సనత్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం డీసీసీ మహిళా అధ్యక్షురాలు కవిత, ఖమర్‌తో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ.. బీజేపీకి గట్టి పోటీనిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. తమ పార్టీలో మహిళలకు సముచిత స్థానం ఉంటుందన్నారు.



సమావేశంలో పాల్గొన్న కాలనీ సమాఖ్య ప్రతినిధులు

రేపు జెక్ కాలనీలో ఆహారోత్సవాలు

అమీర్‌పేట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్‌లోని జెక్ కాలనీలో 26న సాయంత్రం ఆహారోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు శుక్రవారం సమావేశమైన కాలనీ సంక్షేమ సమాఖ్య ప్రతినిధులు వివరాలను వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమలతో పాటు ఉత్తర భారతీయుల ఆహారపు అలవాట్లను స్థానికులకు పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కాలనీ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మల్లు ప్రసాద్, రాజశేఖర్ చందు, సమన్వయకర్త వెంకట్ సోమ తెలిపారు. కాలనీలోని మహాత్మా గాంధీ వీధిలో నిర్వహించే ఈ ప్రదర్శనలో 120కి పైగా ఆహార స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సమాఖ్య సలహాదారు అనంతరెడ్డి, దేవాదాయశాఖ సహాయ కార్యదర్శి అన్నపూర్ణ, కంజర్ల సదాశివ యాదవ్, విశ్వనాథరాజు, టి.శివారెడ్డి, భాస్కర్‌రావు, నాగిరెడ్డి, డీఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.



తుర్రెబాజ్ ఖాన్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

తుర్రెబాజ్ ఖాన్‌కు నివాళి

బోరబండ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): బ్రిటీష్ పాలకులపై తిరగబడి తెలంగాణ పౌరుషాన్ని చూపిన ధీరుడు షహీద్ తుర్రెబాజ్ ఖాన్ అని నగర కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా అన్నారు. ఎస్‌ఆర్‌ఆర్ పురం సైట్-1 కమ్యూనిటీహాల్‌లో జరిగిన తుర్రెబాజ్ ఖాన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుదరయ్య విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు సాంబశివరావు, శేషగిరిరావు, కాంగ్రెస్ నాయకులు సత్తార్, కాసుల మహేష్‌గౌడ్, ఆనంద్‌కుమార్, బాలరాజ్, రజాక్ పాల్గొన్నారు.

ఎల్వీపీఈఐలో 'ఫ్యూచర్ ఈజ్ హియర్'

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లోని సెంటర్ ఫర్ అక్యులర్ రీజెనరేషన్(కోర్) ఆధ్వర్యంలో బ్రైన్ హోల్డెన్ రీసెర్చ్ సెంటర్ పరిశోధనా బృందాలు 'ఫ్యూచర్ ఈజ్ హియర్' సదస్సు రెండో ఎడిషన్ శుక్రవారం నిర్వహించాయి. అమెరికా, జర్మనీ, ఆస్ట్రేలియా దేశాలతో పాటు భారతదేశంలోని 31 సంస్థల నుంచి 200మందికి పైగా శాస్త్రవేత్తలు, గ్రాడ్యుయేట్ విద్యార్థులు, ఇంజనీర్లు, ఆప్తాల్మాలజిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లోని కోర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వివేక్ సింగ్ మాట్లాడుతూ.. ఈ సదస్సు ప్రపంచ వ్యాప్తంగా కంటి పునరుత్పత్తి, అనుబంధ సాంకేతికతలపై పనిచేస్తున్న అత్యుత్తమ మేధావులను ఒక చోటుకు తీసుకు వచ్చిందని చెప్పారు. ఇందులో ప్రదర్శించిన పరిశోధనలు, ఆలోచనలు భవిష్యత్తుకు మార్గదర్శకం కానున్నాయని తెలిపారు. అమెరికాలోని నేషనల్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌ఈఐ)లో పనిచేస్తున్న డాక్టర్ కపిల్ భార్తి, జర్మనీలోని ఓల్డెన్‌బర్గ్ యూనివర్సిటీ క్లినిక్ ఫర్ ఆప్తాల్మాలజీ డైరెక్టర్ డాక్టర్ స్టెఫన్ ష్రేడర్ తమ దేశాల్లో నిధుల అవకాశాలను వివరించారు. సదస్సు చివరలో తొమ్మిది మంది ఉత్తమ పోస్టర్లకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఐసీఎంఆర్, డీబీటీ, సీఎస్ఐఆర్ వంటి భారతీయ సంస్థల నుంచి మద్దతు లభించింది. కార్యక్రమంలో డాక్టర్ వీరేందర్ సంగ్వాన్, డాక్టర్ గీతా వేముగంటి తదితరులు పాల్గొన్నారు.

'నూరేళ్ల నా ఊరు'ను ఆలపించేందుకు ఆహ్వానం

- 28న రవీంద్రభారతిలో ఎంపిక ప్రక్రియ

పంజాగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పల్లె మాధుర్యాన్ని వివరిస్తూ రచించిన నూరేళ్ల నా ఊరు 243 చరణాల గేయ కావ్యాన్ని ఆలపించేందుకు గాయకుల ఎంపిక కార్యక్రమాన్ని ఈ నెల 28న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ప్రజాకవి, గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు వందేళ్ల క్రితం తెలంగాణ జీవన విధానం ఎలా ఉందో వివరిస్తూ రూపొందించిందే నూరేండ్ల నా ఊరు గేయ కావ్యమన్నారు. నాలుగు గంటల నిడివి గల ఈ పాటను పాడేందుకు 243 మంది గాయకులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి ఈ నెల 28న రవీంద్రభారతిలో ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ కష్టాలు



జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 52లో శుక్రవారం భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ రహదారిలో తరచూ ఇలాంటి పరిస్థితి తలెత్తుతుందని, సంబంధింత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

- బంజారాహిల్స్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి)



గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సభలకు ఆహ్వానిస్తున్న వారధి సంస్థ ప్రతినిధులు

'వారధి' ఆవిర్భావం.. 27న సమావేశం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సంఘం, సంస్కృతి, వాణిజ్యం (3సీ) ఈ మూడు ప్రధానాంశాలుగా కార్యకలాపాలు నిర్వహించేందుకు వారధి సంస్థ ఏర్పాటైంది. ఈ సంస్థ ప్రారంభోత్సవాన్ని ఈ నెల 27వ తేదీ సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు గంజి జగన్ బాబు తెలిపారు. ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రలో ఉండే చిన్న వ్యాపారులను అనుసంధానించడానికి తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(టీఏఎంసీసీఐ) సంస్థ పనిచేస్తుందన్నారు. వారధి ప్రారంభోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించామని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మార్గదర్శి సంస్థల ఎండీ శైలజా కిరణ్, సినీ నటుడు సాయికుమార్, పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వ్యాపారులు, సంస్కృతి, వాణిజ్య రంగాల ప్రముఖులు హాజరవుతారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





స్వాధీనం చేసుకున్న సామగ్రి, వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుధీర్‌బాబు

సులభంగా డబ్బు సంపాదించాలని..

నకిలీ యూఎస్ డాలర్లు, నోట్ల ప్రింటింగ్

- నిందితుడి అరెస్ట్
- రూ. 5 లక్షల విలువగల 500 ఫేక్ నోట్లు, ప్రింటింగ్ సామగ్రి స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేందుకు నకిలీ నోట్లు తయారు చేసి సరఫరా చేస్తున్న నిందితుడిని ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ, పహాడిషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా, ఆత్మకూర్ మండలం, అమరచింత గ్రామానికి చెందిన కర్లి నవీన్‌కుమార్ డిప్లొమా ఇన్ మల్టీమీడియా పూర్తి చేశాడు. ఆర్థిక ఇబ్బందులు రావడంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు నకిలీ నోట్లు తయారు చేయాలని పథకం వేశాడు. నోట్ల తయారీకి పనికి వచ్చే 45 జీఎస్ఎం పేపర్ కోసం ఇండియా మార్ట్‌లో వెతుకుతుండగా కోల్‌కతాకు చెందిన వ్యాపారి పరిచయం అయ్యాడు. నకిలీ నోట్ల తయారీకి సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చాడు. నోట్ల తయారీ కోసం ప్రింటర్, కలర్స్ కొనుగోలు కోసం కర్నూల్‌లో ఉన్న స్నేహితుడిని నవీన్ సంప్రదించగా అతడు డబ్బు ఇవ్వడంతో ఎపిసన్ ప్రింటర్, కలర్స్ కొన్నాడు. ఈ ప్రింటర్ సాయంతో తీసిన రూ. 500నోట్లు సరిగా రాకపోవడంతో కోల్‌కతా వ్యాపారి నోట్లలో ఉండే కరెన్సీ త్రెడ్‌ను పోలిన పేపర్‌ను నవీన్‌కు పంపాడు. ఆ పేపర్‌తో సెక్యూరిటీ త్రెడ్ తయారు చేశాడు. త్రెడ్‌ను పేపర్లలో పెట్టి కొరియర్ ద్వారా కోల్‌కతా, విజయవాడ, గుజరాత్ పంపించాడు. యూఎస్ డాలర్ వాటర్‌మార్క్ షీట్లను కూడా తయారు చేసి వేర్వేరు ప్రాంతాలకు కొరియర్ చేశాడు.

నోట్‌లకు సంబంధించిన త్రెడ్‌లు సరఫరా చేస్తున్న తరుణంలో కోల్‌కతా వ్యాపారి గుజరాత్‌కు చెందిన వ్యక్తిని పరిచయం చేశాడు. గుజరాత్ వ్యక్తి నవీన్‌ను కలిసేందుకు హైదరాబాద్ వచ్చాడు. నవీన్‌కు కరెన్సీ ప్రింట్ చేసేందుకు ఖరీదైన ప్రింటర్‌ను ఇప్పించాడు. నవీన్‌కు పేపర్ షీట్‌కు రూ.50 చొప్పున 25 లక్షల షీట్ ప్రింట్ చేసి ఇచ్చే ఆర్డర్ కూడా వచ్చింది. గుజరాత్‌కు చెందిన వ్యక్తి ఆర్డర్ మేరకు రూ.500 నకిలీ నోట్లు రూ.5 లక్షల విలువగలవి ప్రింట్ చేశాడు. ఈ నోట్లను డెలివరీ ఇచ్చేందుకు తుక్కుగూడ జంక్షన్‌లో వేచి చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ, పహాడిషరీఫ్ పోలీసులు అతడిని పట్టుకున్నారు. నిందితుడు నవీన్ నుంచి నకిలీ రూ.500 నోట్లు, రంగులు, ప్రింటర్, 45 జీఎస్ఎం పేపర్, కలర్స్ గాంధీ బొమ్మ వేసిన స్ర్కీన్ ప్రింటింగ్ ఫ్రేములు, సెక్యూరిటీ దారం ఉన్న పేపర్లు స్వాధీనం చేసుకున్నారు.



ఫుట్ ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

మధుమేహంతో పాదం సమస్యలు

- నరాలు బలహీనపడితే ఆకారంలో మార్పు
- అందుబాటులోకి ఆధునిక చికిత్స
- అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ ఆంకిల్ కేంద్రం ప్రారంభోత్సవంలో వైద్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పాదం, మడమ సమస్యలు ఎక్కువశాతం మధుమేహం కారణంగా వస్తున్నాయని అపోలో ఆస్పత్రి పిల్లల శస్త్రనిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ శేషభట్టారు తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో 'ఫుట్ అండ్ ఆంకిల్ కేర్ కేంద్రం' ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నరాలు బలహీనపడినప్పుడు పాదం ఆకారంలో మార్పు వస్తుందన్నారు. దీనికి ఆక్యూట్ చార్కాట్ డిసీజ్ అనే అధునాతన న్యూరోపతి చికిత్స అందిస్తున్నామన్నారు. కింగ్స్ కాలేజ్ ఆస్పత్రి(లండన్) ఫుట్ ఆంకిల్ సర్జన్, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డయాబెటిక్ ఫుట్ సర్జన్స్ అధ్యక్షుడు డాక్టర్ వేణు కవర్తపు మాట్లాడుతూ.. మధుమేహ రోగుల్లో చలనం లోపిస్తే గుండె, మూత్రపిండాల వైఫల్యం, స్ట్రోక్ వంటి సమస్యలకు దారితీస్తుందన్నారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో మినహా భారతదేశంలో మరెక్కడా పాదం, చీలమండ సేవలు అందుబాటులో లేవన్నారు. మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ.. మధుమేహంతో బాధపడే రోగుల్లో చాలామందికి పాదం చీలమండ సమస్యలు ఉంటాయన్నారు. ఫుట్ ఆంకిల్ సర్జన్ వరుణ్ కొమ్మలపాటి, సీఈఓ తేజస్వీరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోండి

- వైద్యాధికారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

హైదరాబాద్ సిటీ, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్‌లు, ఫిజియోథెరపీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేట్ క్లినిక్‌లు, ఆస్పత్రులను నడిపించే వ్యక్తులు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ కదిరివన్, అడిషనల్ డీసీపీ మనోహర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకట్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీరంగ్ అబ్కారీ తదితరులు పాల్గొన్నారు.

కేసు నుంచి తప్పించేందుకు లంచం.. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ/అఫ్జల్‌గంజ్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): కేసు నుంచి పేరును తొలగించేందుకు లంచం తీసుకున్న ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎల్. బాలు చౌహాన్ గతంలో ఓ మిస్సింగ్ కేసులో పేరును తప్పించేందుకు బాధితుడి నుంచి రూ. 1.50 లక్షలు డిమాండ్ చేసి రూ. 50 వేలు తీసుకున్నాడు. బాలు చౌహాన్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇతడి అవినీతిపై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు, బాధితుడి నుంచి లంచం తీసుకున్న విషయాన్ని ధ్రువీకరించుకున్నారు. బాలును శుక్రవారం అరెస్ట్ చేసి, నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

పరేడ్ మైదానంలో కేంద్ర బలగాల రిహార్సల్స్





గణతంత్ర దినోత్సవం కోసం రిహార్సల్స్ చేస్తున్న జవానులు, చిన్నారులు

అడ్డగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో రెండు రోజుల నుంచి కేంద్ర పోలీస్ బలగాలతో రిహార్సల్స్ చేస్తున్నారు. శుక్రవారం నార్త్ జోన్ డీసీపీ రేష్మ పెరుమాళ్‌తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు పరేడ్ మైదానాన్ని సందర్శించారు. జనవరి 26న జరిగే వేడుకలకు ఎలాంటి బందోబస్తు ఏర్పాటు చేయాలి వేడుకలు వచ్చే ప్రజల్ని ఎటువైపు నుంచి అనుమతివ్వాలనేది ప్రణాళికలు చేపట్టారు. ఈ రిహార్సల్స్‌లో కేంద్ర బలగాలతో పాటు నవీ, స్కౌట్ విద్యార్థినులు పాల్గొన్నారు. ఆరోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డీసీపీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించనున్నారు.

రైళ్లలో ఆర్పీఎఫ్ పోలీసుల తనిఖీలు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సరస్వత్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, కానిస్టేబుళ్లు శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేశారు. సికింద్రాబాద్ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని రైళ్లలో ఆర్పీఎఫ్ పోలీసులు క్షుణ్ణంగా ప్రయాణికుల లగేజీలను తనిఖీలు చేశారు. రైల్వేస్టేషన్‌లో వెయింటింగ్ హాళ్ల ప్లాట్‌ఫాంపై తనిఖీ చేసి ప్రయాణికుల వివరాలు తెలుసుకున్నారు.



తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డి

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన గవర్నర్

రెజిమెంటల్‌బజార్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): భారతదేశం రాజ్యాంగాన్ని అమోదించి 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను గవర్నర్ జిష్ణుదేవవర్మ శుక్రవారం ప్రారంభించారు. భారత రాజ్యాంగ విశిష్టతను తెలియజేసేలా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతకు గుర్తింపుగా ఎన్వలప్ కవర్‌ను విడుదల చేశారు. ఈ ఎగ్జిబిషన్ ఏడాది పొడువున అందుబాటులో ఉంటుందని రీజనల్ పాస్‌పోర్టు అధికారి స్నేహజ తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్‌జోన్ డీసీపీ రష్మీపెరుమాళ్, మాజీ రాయబారులు, పీఐబీ అండ్ సీబీసీ అదనపు డైరెక్టర్ శృతి పాటిల్ పోలీసుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న గవర్నర్ జిష్ణుదేవవర్మ

రోడ్లపై మురుగు.. కాంగ్రెస్ నాయకుల ధర్నా

పద్మారావునగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్నా సంబంధిత అధికారులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐతా చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ జెండాలు పట్టుకుని బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని మేకలమండి రోడ్డు మురుగునీరు నిలిచిన ప్రాంతంలో రోడ్డుపై కూర్చుని ధర్నా నిర్వహించారు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్య పరిష్కార దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సాయిసందీప్, రాజశేఖర్, మధు రవీరన్, మునీర్, హరి, ఆశిష్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థినుల స్పోర్ట్స్ మీట్

తార్నాక, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ 2025 ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాకలోని సరోజినినాయుడు వనితా పార్మసీ మహా విద్యాలయంలో విద్యార్థినులకు స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. దీనికి ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె.నిరంజన్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. నగరంలోని పది కాలేజీల నుంచి 330 మంది విద్యార్థినులు పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, షాటుపుట్, లాంగ్‌జంప్, రన్నింగ్ పోటీలో విద్యార్థినులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పార్మసీ మహా విద్యాలయం చైర్మన్ ప్రభాశంకర్, కన్వీనర్ మంజిత్‌రెడ్డి, అనీల్ మిశ్రా, సుధీర్ మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న నిరంజన్ తదితరులు

ఇంజనీరింగ్ ట్రాక్‌మన్‌ల సమస్యలను పరిష్కరించాలి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జనవరి24 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఇంజనీరింగ్ ట్రాక్‌మన్‌లకు ఆరు గంటలతో డ్యూటీ రోస్టర్‌తో పాటు రెండు షిఫ్టుల పని విధానం అమలు చేయాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శంకర్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ కార్యాలయం ఎదుట యూనియన్ నేతలతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైల్వేలో అత్యంత కష్టతరమైన విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు ఆరు గంటల పని విధానంతో రెండు షిఫ్టుల రోస్టర్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే ఇంజనీరింగ్ విభాగంలో ప్రమోషన్ చానల్ ఏర్పాటు చేయాలని మహిళా ఉద్యోగులకు ఇతర విభాగాల్లో ట్రాన్స్‌ఫర్ అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ డివిజనల్ కార్యదర్శి ఉదయ్ భాస్కర్, రామకృష్ణ, సికింద్రాబాద్ జోనల్ కార్యదర్శి రవీందర్, అధ్యక్షుడు ఖాజాబాబు, అసిస్టెంట్ డివిజనల్ కార్యదర్శి చిలుకు స్వామి, శ్రీనివాస్, రమేష్‌కుమార్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ నవనీత్, యుగేందర్ రాజేందర్, ఎలందర్ అంజయ్య, సంపత్‌రావు, విఠల్‌లు పాల్గొన్నారు.



రైల్వే డివిజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీహెచ్ శంకర్‌రావు

కొండపోచమ్మ సాగర్ మృతుడి కుటుంబానికి కిషన్‌రెడ్డి పరామర్శ

పద్మారావునగర్, జనవరి 24 (ఆంధ్ర జ్యోతి): కొండ పోచమ్మ సాగర్ ఘటనలో ప్రమాదవశాత్తు మృతి చెందిన దినేశ్వర్ కుటుంబ సభ్యులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని చాచానెహ్రూనగర్‌లో గల వారి నివాసంలో కలిసి పరామర్శించారు. మృతుడి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం ప్రమాద ఘటన, కుటుంబం వివరాలను తెలుసుకొని అండగా నిలుస్తామని తెలిపారు. ఎలాంటి సమస్య కలిగినా తనను కలవాలని తెలిపారు. బీజేపీ పార్లమెంటు కన్వీనర్ టీ.రాజశేఖరరెడ్డి, అమీర్‌పేట్ కార్పొరేటర్ కే.సరళ నాయకులు వై.సురేశ్‌కుమార్, ఎస్ రాజు, కేఎం కృష్ణవై శ్రీనివాస్ ముదిరాజ్, విద్యామోహన్, లక్ష్మి, హిమబిందు, రామంమహేశ్ కిషన్‌రెడ్డి ఉన్నారు.



దినేశ్వర్ తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి తదితరులు

వస్తు సామగ్రి కొనుగోళ్లలో పారదర్శకతకు జీఈఎం

హైదరాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రైల్వేకు అవసరమైన వస్తుసామగ్రి కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహించేందుకు గవర్నమెంట్ ఈ మార్కెట్ ప్లేస్ (జీఈఎం) పోర్టల్ ఉపయోగపడుతుందని దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ పేర్కొన్నారు. నాణ్యత, పారదర్శకతతో పాటు విశ్వసనీయతకు జీఈఎం ఆన్‌లైన్ సేవలు ఉపయోగపడతాయన్నారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం ఆడిటోరియంలో శుక్రవారం రైల్వే విజిలెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నీరజ్ అగర్వాల్ మాట్లాడుతూ.. రైల్వేలోని వివిధ విభాగాల అధికారులు జాప్యం లేకుండా కొనుగోళ్లు చేయడంతో పాటు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వహించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని అనుసరించాలన్నారు. ఈ సందర్భంగా ఐఆర్ఎస్ఎస్ డైరెక్టర్ అనూజ్‌కుమార్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చేసే సాధారణ పొరపాట్లను జీఈఎం ద్వారా నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్ (పి.సి.ఎం.ఎం)రాజేష్, .పి.ఖాడే, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె.వినయన్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాలుడి అంత్యక్రియలు



బాలుడి మృతదేహాన్ని అంత్యక్రియల కోసం తీసుకెళ్తున్న తల్లిదండ్రులు

అడ్డగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాలుగు నెలల బాలుడు మృతి చెందడంతో స్వచ్ఛంద సంస్థల సహకారంతో సికింద్రాబాద్‌లో అంత్యక్రియలు శుక్రవారం చేశారు. వెస్ట్ బెంగాల్ కూచ్ బిహార్ రాష్ట్రానికి చెందిన హితేన్ బర్మన్, పూర్ణిమా బర్మన్ భార్యాభర్తలు. వీరి కుమారుడు ఆదిత్య(4నెలలు) పుట్టుకతోనే శ్వాసకోశ సమస్యతో ఇబ్బందులు పడుతున్నాడు. లివర్ సమస్య ఉన్న బాలుడిని బిహార్‌లో ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో చూపించగా అక్కడి వైద్యుల సూచన మేరకు బాలుడిని డిసెంబరు 30న గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. బాలుడికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స చేశారు. అయినా బాలుడి ఆరోగ్యం కుదుట పడలేదు. శుక్రవారం బాలుడి పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బిహార్ నుంచి సికింద్రాబాద్‌కు రావడం, బాలుడి తల్లిదండ్రుల వద్ద డబ్బు లేకపోవడంతో బాలుడిని పట్టుకుని గాంధీ ఆస్పత్రి జనహిత సేవా ట్రస్ట్ వద్ద కూర్చొని రోదిస్తున్నారు. చనిపోయిన కొడుకుతో ఊరెళ్లలేమని అక్కడి వాళ్లకు చెబుతూ రోదిస్తున్నారు. ఆ సమయంలో రియల్ వివేక్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తాతో పాటు బన్సీలాల్‌పేట్‌లోని నాగన్న కుంట శ్మశానవాటిక ఇన్‌చార్జి శంకర్ సహకారంతో బాలుడి మృతదేహాన్ని శుక్రవారం రాత్రి ఖననం చేశారు. కష్ట సమయంలో ఆదుకున్న వివేక్ ఫౌండేషన్, జనహిత ట్రస్ట్ ప్రతినిధులు నర్సింగ్‌రావు, శ్మశానవాటిక ఇన్‌చార్జీలకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మహాకుంభ మేళాకు ప్రత్యేక రైళ్లు నడపండి: వీహెచ్‌పీ

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల నుంచి మహాకుంభ మేళాకు ప్రత్యేక రైళ్లను నడపాలని కోరుతు విశ్వ హిందు పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతన శశిధర్ శుక్రవారం రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌కు వినతిపత్రం సమర్పించారు. 144 సంవత్సారాలకొకసారి వచ్చే మహాకుంభ మేళాలో పుణ్య స్నానాలకు వెళ్లే భక్తులు కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని జీఎంను కోరారు. ప్రస్తుతం ఉన్న రైళ్లు వారాంతంలో ఉన్నాయని, ప్రతీరోజు రైళ్లు నడిచే విధంగా చూడాలన్నారు. జీఎంను కలిసిన వారిలో సంస్థ ప్రతినిధులు భేరీ సునిత, బుచ్చిరెడ్డి, కిషోర్, రజనీకాంత్ పాల్గొన్నారు.

నేటి నుంచి దయా మ్యాజిక్ షో

హరిహరకళాభవన్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ హరిహరకళాభవన్‌లో శనివారం, ఆదివారం (రెండు రోజులు) మధ్యాహ్నం 4 గంటలకి, రాత్రి 7 గంటలకి మ్యాజిక్ షోలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ప్రముఖ మెజీషియన్ కె.దయానిధి, నిర్వాహకుడు కార్తీక్ తెలిపారు. హరిహరకళాభవన్ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభిన్న అంశాలతో 14 మంది కళాకారుల సహకారంతో గంటన్నర షో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఐడెంటిటి కార్డుతో 50 శాతం డిస్కౌంట్‌తో షో చూడొచ్చని తెలిపాడు.

దివ్యాంగురాలికి వాకర్ అందజేత

అడ్డగుట్ట: దివ్యాంగులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సెవన్ రేస్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సారా సూచించారు. అడ్డగుట్టకు చెందిన దివ్యాంగురాలు సరితకు శుక్రవారం ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సార ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నడవలేని పరిస్థితిలో ఉన్న దివ్యాంగులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.

వెంకట్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులు



వెంకట్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేతలు

అడ్డగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్‌లో రూ.30 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో రూ.50 లక్షలతో అనేక అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. సికింద్రాబాద్‌లో ఐదు డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అడ్డగుట్ట డివిజన్ వెంకట్‌నగర్ బస్తీలో రూ.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గంట రాజుసాగర్, గణేష్ యాదవ్, సాయిందర్, సురేష్, అంజయ్య, భూపతిహరి, ప్రభాకర్, శివకుమార్, మహిళా సేవాదళ్ సీనియర్ నాయకులు రాంలీల, మహిళా నాయకులు సులోచన, చంద్రకళ, వరలక్ష్మి, జగదీష్ పాల్గొన్నారు.

లావణ్య మృతి బాధాకరం: ఎమ్మెల్యే తలసాని

పద్మారావునగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే లావణ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ భోలక్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు లావణ్య గురువారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న తలసాని శ్రీనివాస్‌యాదవ్ మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త, పిల్లలను పరామర్శించారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, వెంకటేశన్‌రాజు, ఏసూరి మహేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

అడ్డగుట్ట, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జీవిత చరిత్రను ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని బీజేపీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు సౌందర్య సూచించారు. శుక్రవారం తుకారాంగేట్‌లోని షిరిడి సాయిబాబా హైస్కూలులో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధానం గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ తరం విద్యార్థులు అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, బీజేపీ నేతలు హంసరాజు కృష్ణ, ఉదయ్, శివాజీ, రాజశేఖర్, వెంకటస్వామి, లక్ష్మణ్, రాములమ్మలు పాల్గొన్నారు.

రైలులో గుజరాత్‌కు గంజాయి సరఫరా

ముగ్గురి అరెస్టు
21 కిలోల సరుకు స్వాధీనం



నిందితులను అరెస్టు చూపుతున్న రైల్వేపోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురిని సికింద్రాబాద్ రైల్వేపోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2.15 లక్షల విలువ చేసే 8.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేపోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ జావెద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. సులువుగా డబ్బు సంపాదించేందుకు ముగ్గురు గంజాయి సరఫరా చేయాలనుకున్నారు. మధ్యప్రదేశ్ బబల్‌పూర్‌కు చెందిన రవీంద్ర డాకువా, ఒడిస్సా, గంజాం జిల్లా బధ్దడ గ్రామానికి చెందిన మిధున్ సేథీ(33), పాండవ్ నాయక్(60)లు కలిసి చిన్నచిన్న కంపెనీలో పని చేసుకుంటున్నారు. డబ్బు కోసం గంజాయి కొనుగోలు చేసి గుజరాత్‌కు సరఫరా చేయాలనుకున్నారు. రవీంద్ర డాకువా దగ్గర ఉన్న రూ.2.15 లక్షల విలువ చేసే 8.6 కిలోల గంజాయిని మిథున్ సేథీ, పాండవ్ నాయక్‌లకు ఇచ్చి గుజరాత్‌కు తీసుకెళ్లాని బేరం కుదుర్చుకున్నారు. బర్హంపూర్ రైల్వేస్టేషన్‌లో ఇద్దరు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. జనరల్ బోగీలో ఎక్కి గంజాయిని బెర్తుల కింద దాచిపెట్టారు. ఈలోగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జీఆర్పీ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్, ఎస్సైలు, కానిస్టేబుళ్లు రైలులో తనిఖీ చేయగా గంజాయి లభించింది. దీంతో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా గుజరాత్‌కు తీసుకెళుతున్నట్లు ఒప్పుకున్నారు. వీరి నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. రవీంద్ర డాకువా పరారీలో ఉన్నాడు.

చెన్నై రైలులో 12 కిలోలు

విశాఖపట్నం నుంచి తమిళనాడుకు గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వేపోలీసులు అదుపులోకి తీసుకుని 12.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు చెన్నైకి చెందిన మని కాంచిపురానికి చెందిన అస్లాం(27) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. అస్లాం సులువుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి సరఫరా చేసేందుకు బేరం కుదుర్చుకున్నాడు. అస్లాం ఒక కేసులో నెల రోజుల పాటు జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటికి వచ్చాడు. మని డబ్బు ఎర చూపి అస్లాంతో విశాఖపట్నం నుంచి చెన్నైకి గంజాయి తీసుకెళ్లాలని భేరం కుదుర్చుకున్నాడు. చెన్నైకి నేరుగా రైలు లేకపోవడంతో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు వచ్చాడు. ఆ సమయంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో విశాఖ రైలులో తనిఖీలు చేయగా అస్లాం వద్ద గంజాయి దొరికింది. వెంటనే సరుకును స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండు తరలించారు. మని కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.



రోడ్డు భద్రత ఉత్సవాల్లో ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు

సిగ్నల్స్ జంప్ చేయొద్దు: ఏసీపీ

బౌద్ధనగర్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు సిగ్నల్స్ జంప్ చేయొద్దని ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ కోరారు. శుక్రవారం ఆలుగడ్డబావి వద్ద చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వాహనాదారులకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సెలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే క్షేమంగా ఇంటికి చేరుకుంటారని తెలిపారు. వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలని కోరారు.